డ్రైనేజీలైన్ పెండింగ్ పనులు ప్రారంభించాలి

ఆల్విన్‌కాలనీ: డ్రైనేజీలైన్ పెండింగ్ పనులన వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ శాతవాహన కాలనీ, జల వాయువిహార్, ఆదిత్యనగర్, నిజాంపేట్ మెయి న్‌రోడ్డు, హైదర్‌నగర్ కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సీవరేజ్ పైపులైన్ పనులను వాటర్‌వర్క్స్ జీఎం, డీజీఎం, మేనేజర్, సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో వాట ర్‌వర్క్స్ జీఎం హరిశంకర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రియాంక, సూపర్‌వైజర్ నరేంద్ర, సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అసోసియేషన్ సభ్యులకు సన్మానం



బాలానగర్: బాలానగర్ డివిజన్ పరిధిలోని గీతానగర్ కాలనీ నూతన కమిటీ సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని కలిశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డిని, ప్రధాన కార్యదర్శి కాళిదాస్, కోశాధికారి కిషోర్ కుమార్‌లను కార్పొరేటర్ సన్మానించారు. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు.

సైబర్‌వాల్ నెట్‌తో జేఎన్‌టీయూ ఒప్పందం

బాలానగర్: సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ అండ్ ట్రెనింగ్ కంపెనీ, సైబర్‌వాల్ నెట్‌తో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సుల్తాన్‌పూర్, జేఎన్‌టీయూ ఎంఓయు ఒప్పం దం చేసుకుంది. సైబర్ సెక్యూరిటీ డొమైన్‌లో విద్య, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ అవగాహన ఒప్పందం లక్ష్యాలు. కార్యక్రమం లో వర్సిటీ వీసీ టి. కిషన్‌కుమార్‌రెడ్డి, రెక్టార్ కె. విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, సుల్తాన్‌పూర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. నరసింహ, సైబల్‌వాల్ నెట్ సీఈఓ పాలేపు శ్రీప్రసాద్ పాల్గొన్నారు.

నిమజ్జనానికి సర్వం సిద్ధం!

- 3 చెరువుల వద్ద సౌకర్యాలు
- విద్యుత్ దీపాలతో అలంకరణ
- నిరంతరం పోలీసుల నిఘా
- వ్యర్థాలను తొలగించేందుకు సిద్ధంగా సిబ్బంది



కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువు వద్ద అందుబాటులో ఉన్న క్రేన్‌లు

కూకట్‌పల్లి: వినాయక నిమజ్జనం సజావుగా సాగేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాం టి అసౌకర్యం కలగకుండా ఆయా ప్రాంతాలలో అధికారులు సౌకర్యాలు కల్పించారు. సర్కిల్ పరిధిలోని ఐడీఎల్ రంగధాముని చెరువు, ప్రగతి నగర్ చెరువు, అంబీర్ చెరువు, హస్మత్ పేటలోని బోయిన చెరువు మూడు చెరువుల వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నగరంలో మినీ ట్యాంక్ బండగా పేరు పొందిన రంగధాముని చెరువు వద్ద కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ అధికారులు భారీ ఎత్తున విద్యుత్ అలంకరణతో పాటు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేశారు.

అందుబాటులో 7 క్రేన్లు, 4 ఇటాచీలు

కూకట్‌పల్లి జోన్ పరిధిలో అతి ముఖ్యమైన ఐడీఎల్ చెరువు వద్ద 7 క్రేన్లను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక్క క్రేన్‌కు ఒక ఆపరేటర్ ఆరుగురు లేబర్‌లు రెండు షిఫ్టులుగా పని చేస్తారు. ఇలా నిమజ్జనోత్సవాలు పూర్తయ్యేంత వరకు వీరు పనిచేస్తూనే ఉంటారు. అదే విధంగా మరుసటి రోజు ఉదయం నాలుగు ఇటాచీల ద్వారా గార్బేజ్ తొలగించడానికి నలుగురు లేబర్ చొప్పున పనిచేస్తారు. ఎప్పటికప్పుడు గార్బే జిని తొలగించి చెరువులు శుభ్ర పరుస్తూ ఉంటారు.



ఐడీఎల్ చెరువు వద్ద చిన్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిద్ధమైన బేబీపాండ్

ఇది కాకుండా ఐడీఎల్ చెరువులో ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌లో కూడా చిన్న వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక్కడ భక్తులు పూర్తి స్థాయిలో నీటిలోకి రాకుండా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

అన్ని శాఖల సమన్వయంతో..

విద్యుత్ శాఖ విద్యుత్ అలంకరణతో పాటు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉండే విధంగా 24 గంటల పాటు సిబ్బంది పని చేసే విధంగా ఏర్పాటు చేశారు. వాటర్ వర్క్స్, మెడికల్, హెల్త్ క్యాంప్ అధికారులు, ఆర్టీసీ, గజ ఈతగాళ్లు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్ పోలీసులు, ఫైర్ సిబ్బంది, అటవీ సిబ్బంది, నీటి పరదారుల శాఖ అధికారులు, జీహెచ్‌ఎంసీ శాని టేషన్ విభాగం, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అందుబా టులో ఉండనున్నారు. అన్ని శాఖలను కో ఆర్డినేట్ చేస్తూ ఇన్‌చార్జీలను నియమించారు. మూడు షిఫ్టు లుగా విధులు నిర్వహించే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రతి సంవత్సరం ఐడీఎల్ చెరువులోనే 35 వేల వరకు వినాయక విగ్ర హాలను నిమజ్జనం చేస్తుంటారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఆధ్వర్యంలో ఉప కమిషనర్‌లు, ఇం జనీర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు, ట్రాన్స్‌పోర్టు అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్ పోలీస్ రవాణా వ్యవస్థ విద్యుత్ శాఖ, మెట్రో, వాటర్ వర్క్స్ అధికారుల కో ఆర్డినేషన్ సమావేశం నిర్వ హించి అందిరికీ బాధ్యతలను అప్పగించారు.

హోటల్ వ్యర్థాలను నాలాలో వేయొద్దు



మోతీనగర్: హోటల్‌లో మిగిలిన తినుబండారాలు, వ్యర్థాలను ఇళ్ల మధ్యన ఉన్న నాలాలో వేయొద్దని, యజమానిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. మూసాపేట డివిజన్ స్నేహపురి కాలనీ మోతీనగర్ ప్రధాన రోడ్డులో రాస్తారోకో నిర్వ హించారు. హోటల్ వ్యర్థాలను నాలాలో వేయడం వల్ల పొంగిపొర్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు ఎక్క డికక్కడ నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి సమ స్యను అడిగి తెలుసుకున్నారు. స్థానిక జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్ అక్కడికి చేరుకొని ధర్నా నిర్వహిస్తున్న బాధితులతో మాట్లాడారు. పొంగు తున్న డ్రైనేజీకి తాత్కాలికంగా మరమ్మతులు చేయిం చారు. దీంతో స్థానికులు ధర్నా విరమించారు. జల మండలి మేనేజర్ హోటల్ నిర్వాహకులకు నోటీ సులు అందజేశారు. త్వరలో ప్రత్యేకంగా డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహిం చారు. గిడుగు రామ్మూర్తి, తెలుగు తల్లి వేషధా రణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గిడుకు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహిం చుకుంటామని వివరించారు. తెలుగు భాషా గొప్పతనాన్ని వివరించారు.



రూ.79.58 కోట్ల వ్యయంతో నాలాల విస్తరణ

పీఏసీ చైర్మన్ గాంధీ

ఆల్విన్‌కాలనీ: రూ.79.58 కోట్ల వ్యయంతో నాలాల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పరికి చెరువు ధరణినగర్ నుంచి ప్రేమ్ సరోవర్ వరకు రూ.8.76 కోట్ల వ్యయంతో నాలా విస్తరణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం, ఆర్‌సీసీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం, నాలా విస్తరణ నిర్మాణం పనులకు శుక్రవారం కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ఎస్ఎన్‌డీపీ విభాగం అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరణి నగర్, ప్రేమ్ సరోవర్ వరకు నాలాకు ఇరువైపులా ప్రహరీ నిర్మించటం జరుగుతుందని తెలిపారు. నాలా విస్తరణ వల్ల ఎటువంటి ఇబ్బందులు కల గకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాలా విస్తరణ పనులు వేగవంతం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు.



నాలా విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్‌లు

గణనాథుడికి ఘనంగా పూజలు



ఎల్‌బీనగర్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న భక్తులు



బాలాజీనగర్‌లోని వినాయకుడి పూజలో వైఎస్సార్‌సీపీ నాయకులు

గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆయా మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వివిధ చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. వినాయక విగ్ర హాల నిమజ్జనం ప్రారంభమైంది. – కూకట్‌పల్లి జోన్ బృందం



కూకట్‌పల్లి వినాయకుడి వద్ద మహిళలకు పసుపు, బొట్టు వితరణలో పాల్గొన్న మహిళా భక్తులు



పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు



ఐడీఎల్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌లో చిన్న వినాయక నిమజ్జనాలు



ఆల్విన్‌కాలనీలోని ఆదిత్యనగర్‌లో నిర్వహించిన కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు